నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మిడ్జిల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా జిల్లా కార్యదర్శి వాడియాల మాజీ గ్రామ సర్పంచ్ అరుణ జ్ఞాపకార్థకంగా వాడియాల గ్రామంలో ఐద్వా మహిళా సంఘం, రైతు సంఘం, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ముగ్గుల పోటీలను నిర్వహి స్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,రైతు సంఘం నాయకులు, డివై ఎఫ్ఐ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహు మతులను అందజేస్తామని వారు తెలిపారు. వాడియాల గ్రామ మహిళలు, విద్యార్థినీలు పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు



కామ్రేడ్ ఎ. అరుణ ఐద్వా జిల్లా కార్యదర్శి

గాలిపటాలు పంపిణీ

నవతెలంగాణ- రాజాపూర్

బోగీ సందర్భంగా గాలిపటలను ఎగరా వేయడం ఈ పండుగ ప్రత్యేకతను చాటుతూ రాజాపూర్ మండలంలోని చొక్కంపేట్ గ్రామంలో హయెషా లేడీస్ కార్నర్ ప్రోపరేటర్ యువనేత అభిమన్యు రెడ్డి అభిమానిగా ఆయనను ఆదర్శంగా తీసుకుని మహమ్మద్ అజ్మీరా బేగం తన ఉదారతో సంక్రాంతి పండుగని పురస్కరించుకుని 50 మంది చిన్నారులకు గాలి పటలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కొఆప్షన్ మెంబెర్ అజీమోద్దీన్, మంచాల మల్లేష్,పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షుడు అజీమ్, గ్రామ యూత్ వింగ్ అధ్యక్షుడు మీసాల రాజు, సురేష్, నవీన్ చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సమాజానికి జ్ఞాన సంపదను అందించండి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

సమాజానికి జ్ఞాన సంపదను అందించండని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారి సభ్యులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మా కుమారీస్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాట్లాడుతూ మీరు ఎంచుకున్న మార్గం సమాజానికి మేలు చేస్తుంది అని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేని బ్రహ్మా కుమారీస్ సభ్యులు ఘనంగా సత్కరించారు.మౌంట్ అబూ నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ప్రసాదం అందించారు. కార్యక్రమంలో బ్రహ్మా కుమారి మహదేవి, అనసూయ, వీరమణి, సులోచన, ఉమమహేశ్వరి, భారతి, స్వరూప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

22న అయోధ్యలో బాలరాముడి విగ్రహావిష్కరణ

• బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ



నవ తెలంగాణ - మహబూ బ్ నగర్

అయోధ్యలో ఈ నెల 22వ తేదీన బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ తెలిపారు. ఆదివారం ఆమె పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛ దేవాలయ కార్యక్రమాన్ని నిర్వహించారులిదేశంలోని దేవాలయల పరిసరాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు శ్రమదానంలో పాల్గొనాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆదివారం పద్మావతి కాలనీలోని మర్లు పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ లో శుద్ధి కార్యక్రమం చేపట్టి ఆలయ ప్రాంగణాన్ని నీటితో శుద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్య నగరంలో బాలరామ ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది కాబట్టి దేశంలోని ప్రతి దేవాలయాన్ని పరిశుభ్రంగా శుద్ధి చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో ,వార్డులలో ఉన్న ఆలయాలను శుద్ధిచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ ,కృష్ణయ్య, బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి ,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చెన్నవెళ్లి గ్రామనికి చెందిన ఎడ్ల జంగయ్య(57) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధా వెంకటరామిరెడ్డి, గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగయ్య, నాగేష్, మైబు, మల్లేష్, బాలస్వామి, జితేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, లక్ష్మణ్, భరత్, మాజీ సర్పంచ్ గువ్వల నరసయ్య, రాజాపూర్ మండల్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఉపాధ్యక్షులు అచ్యుత్‌రెడ్డి, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామంలో యాదయ్య(50) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని య్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, శ్రీను, సత్యనారాయణ, యాదయ్య, యాదగిరి, కాంత్ రెడ్డి, వెంకటయ్య, యాదయ్య, కుమార్, కృష్ణయ్య, రాజాపూర్ మండల్ %దీక్షూ% పార్టీ, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పల్లెపండగ సంక్రాంతి

• గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబించే సంక్రాంతి
• ముగ్గులు, బండ లాగుడు కోడిపందెం పోటీలో పల్లెల్లో వెదజల్లుతున్న క్రాంతి
• పట్నం వదలి పల్లెబాట పడుతున్న ప్రజలు
• పండగపై వ్యవసాయ దిగుబడుల ప్రభావం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

సంక్రాంతి పండగ అంటేనే మూడు రోజుల పండగ. రంగవల్లులతో వాకిల్లు అలంకరించుకుంటాయి. అనేక రకాల వంటకాలు, రుచికరమైన పిండి వంటలు పతంగులను విడుస్తూ.. చిన్నారులు ఆడే ఆటలు చూడ ముచ్చటగా ఉంటాయి. ఇండ్లలో అరిసెలు, పిండి వంటలు, ఇంటిముంగిట బసవన్నల సందడితో జాతర వాతావరణం ఉంటుంది. మరీ ముఖ్యంగా పండగ రోజు బండ లాగుడు పోటీలు, ఎడ్ల బండ్లతో ఊరేగింపులు కోడి పందెం ఆటలు సైతం ఇక్కడ ప్రాచుర్యం పొందినాయి. ఆడపిల్లలు ముసలి తాతల నవ్వులు చూడ ముచ్చటగా ఉంటాయి. మూడు రోజుల పాటశాలలు, కలాశాలలకు సెలవులు ఉండటంతో గ్రామాలలో వీరి అల్లరికి అంతూ పొంతూ ఉండదు.



సంక్రాంతి పండగ అనగానే మనకు పల్లెలు గుర్తుకు వస్తాయి. గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబించే ఈ పండగకు పల్లెల నుండి వలస పోయిన వారంతా సొంతూరుకు వస్తారు. గ్రామీణ ప్రాంతాలలో జరిగే క్రీడలు, ముగ్గుల పోటీలు, బండలాగుడ వంటి ఆటలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి వైభవానికి దగ్గరగా ఉండే ఈ పండగ మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు, వర్షాభావ పరిస్థితుల వల్ల దిగుబడి తగ్గింది. దీంతో సంక్రాంతి పండగ ఉత్సవాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయి



రైళ్లు, బస్సుల్లో రద్దీ

హైదరాబాద్ నుండి జిల్లాకు రైళ్లు, ఆర్టీసి బస్సుల ద్వారా సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి ప్రాంతాలకు రైలు సౌకర్యం ఉంది. ఈసౌకర్యం ఉపయోగించుకొని ప్రయాణికులు మూడు రోజుల నుండి జిల్లాకు చేరుకుంటున్నారు. ఇక మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రతి ఒకరు సొంత ఊరికి చేరుకుంటున్నారు. ప్రయాణ భారం లేకపోవడంతో పండగ పేరుతో సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. ఇక గ్రామాలల్లో సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండగ జరుపుకుంటారు. ఇక పల్లెలో ఆనందానికి అవధులు లేకుండా ఉంటాయి. గ్రామంలో మహిళా సంఘాల వారు గ్రామపంచాయితీల వారు నిర్వహించే ముగ్గుల పోటీలో పాల్గొంటారు. ఇందులో విజేతలుగా నిలిచి వారికి బహుమతులు సైతం ఇస్తారు. ప్రకృతికి అతిదగ్గరగా ఉండే సంక్రాంతి పండగ అంటనే గ్రామాలలో సందడి నెలకొంటుంది.



పత్తి ధర లేక రైతన్న విలవిల

• కూలీలు లేక రాలిపోతున్న తెల్లబంగారం • పత్తి రైతులు
• ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు



నవతెలంగాణ-బాలానగర్

మండలంలో 37 గ్రామపంచాయతీలలో 7 వేలఎకరాలలో పత్తి సాగు చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న జొన్న 6000. వేల ఎకరాలలో సాగు చేసినప్పటికీ చెన్న మొక్కజొన్న పంట పంట పైసలు చేతికి వచ్చినట్లు రైతులు తెలిపారు. రైతులు బోరుబావుల కింద 14 వేల ఎకరాలలో వరి సాగు చేసినప్పటికీ ఎన్నికల సమయం ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి వారి డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. మరి కొంతమంది రైతులు బయట రైస్ మిల్లులకు అధిక ధర వస్తుందని రైతులు తెలిపారు. వడ్లు విక్రయించిన సంగతి తెలిసిందే దీంతో పత్తి రైతులు మాత్రం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలో పాలమూరు కాటన్ మిల్లులో క్వింటాల్ ధర 6500 పలుకు తుందని రైతులు ఆటోలలో బస్తాలు నింపుకొని వెళ్లి విక్రయించుకుంటున్నారు .పండించిన పత్తిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే ఇంత ఇబ్బంది కలగకుండానేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పత్తి మొక్కజొన్న వరి కందులు పలు పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే రైతులకు లాభం కలుగుతుందని రైతుల అంటున్నారు. గ్రామాలలో కూలీలు పరిశ్రమలకు కోళ్ల ఫారాలకు పనిచేయటానికి వెళ్లడంతో గ్రామాలలో కూలీల కొరత తీవ్రంగా ఉందని రైతులు తెలిపారు. ఒక ఎకరా వరి నారు వేయడానికి 7,000 కూలీలు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. పతి తీయడానికి రోజు కూలి 600 రూపాయలు రోజువారి చొప్పున మహిళలు తీసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. మార్కెట్లో పత్తికి ధర లేకపోవడంతో రైతులు ఆటోలో ట్రాక్టర్లలో సంచులను పత్తి మార్కెట్ కు తీసుకు వెళ్ళగా వారి ఇష్టం వచ్చిన ధర వేస్తూ కొనుగోలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు రైతు రాజు ఎలా అవుతారని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు పెట్టిన పెట్టుబడికే దిక్కు లేకపోతే రైతు రాజు ఎలా అవుతారని రైతన్నలు తెలిపారు.

రైతులు ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురుస్తాయని నెపంతో వర్షాధారానికి ఆధారపడి అధికంగాపత్తి సాగు చేసిన రైతులు దిగుబడి లేక ధర లేక కూలీలు దొరకగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. పత్తి రైతులు అప్పు తెచ్చాము .పంటలు సాగు చేసాం వర్షాలు పడలేదు దిగుబడి రాలేదు మార్కెట్లో ధర లేదు ఏం చేయాలనో దిక్కుతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు పత్తి సాగు చేశారు మరి కొంతమంది రైతులు మొక్కజొన్న, జొన్న, కంది పంటలు సాగు చేశారు మరి కొంతమంది రైతులు బోరు బావుల కింద ఎండుమిర్చి సాగు చేశారు. దీంతో సంక్రాంతి పండుగ వచ్చినప్పటికీ పత్తి ధర లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు .ఇప్పటికే మార్కెట్లోకి వెళ్లి పంటిన పంటలకు అమ్ముకొని మళ్ళీ రవి సీజన్ కు రైతన్నలు సిద్ధం కావాల్సింది ఉండగా దిక్కుతోచని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సెల్ఫోన్ డబ్బాలో చోరీ

నవతెలంగాణ- మిడ్జిల్



మండల కేంద్రంలోని నరేష్ మొబైల్ షాపులో శనివారం రాత్రి మొబైల్ షాపు షెటర్ వెనకాల నుండి సెటరు పగలగట్టి లోపలికి చోరబడి సెల్ ఫోన్లు , చార్జర్లు ,మొబైల్ మెకానిక్ వస్తువులు, దాదాపు 70000 నష్టం వాటిల్లిందని నరేష్ తెలిపారు. మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై పక్కనే ఉన్న మొబైల్ షాపులో చోరీ కావడంతో మండల ప్రజలు ఆందోళన గురవుతున్నారు. మొబైల్ షాప్ యజమాని నరేష్ అనంతరం చోరీకి గురైన సంఘటన పైన పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెల్ ఫోన్లు రిపేరు కోసం వచ్చినయి షాపులో పెట్టి శనివారం సాయంత్రం జడ్చర్లకు వెళ్లనని నరేష్ తెలిపారు. ఆదివారం ఉదయం పక్క షాపు యజమాని సమాచారం ఇవ్వడంతో షాపింగ్ చేసి చూడగా వస్తువులన్నీ మాయమైనట్లు తెలిపారు. షాపులో దొంగతనానికి పాల్పడిన గుర్తించి నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

పందుల దొంగల రిమాండ్..

నవ తెలంగాణ - ఊరుకొండ

పందులను దొంగలించిన ముగ్గురు వ్యక్తులను ఆదివారం రిమాండ్ కు పంపినట్లు ఎస్సై డీ. లెనిన్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి ఆంజనేయులుకు సంబంధించిన 28 పందులను హైదరాబాద్ కు చెందిన మక్కల నగేష్, మొక్కల రాజు, మక్కల రజనీకాంత్ లతో పాటు రాజేష్ లు కలిసి ముచ్చర్ల పల్లి శివారులో డిసెంబర్ 28న పందులను దొంగిలించారు. దొంగిలించిన వారి నుండి 28 పందులను స్వాధీనం చేసుకొని మక్కల నగేష్, మొక్కల రాజు, మక్కల రజనీకాంత్ లను రిమాండ్ కు తరలించామని.. రాజేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. త్వరలో పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

బిల్లులు రాక ..అప్పులు కట్టలేక ..

• బిల్లులు రాక అర్ధాంతంగా ఆగిపోయిన గ్రామపంచాయతీ భవనాలు.
• జీపీ భవనాలు నిర్మించాలని నిధులు మంజూరు చేసిన నిర్మించని అధికారులు.
• మందుబాబులకు అడ్డాగా మారిన పంచాయతీ భవనాలు
• అద్దె భవనాల్లో గ్రామపంచాయతీ భవనాలు.



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో ఆరు గ్రామపంచాయతీలలో నూతన భవనాలు నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒక్కొక్క భవనానికి 22 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. సర్పంచులు అధికారులు స్థల లేకపోవడంతో నిర్మించలేకపోయారు కొన్ని గ్రామాలలో పంచాయతీ భవనాలను నిర్మించారు గాలికి వదిలేశారు. బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్,చిన్న రేవెల్లి. మోతిఘనాపూర్ గ్రామాలల్లో నూతన పంచాయతీ భవనాలను నిర్మించారు. ప్రారంభించారు మండల పరిధి లోని పెద్ద రేవెల్లి. బోడ జానంపేట. హేమాజీపూర్ మరి కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు అర్ధాంతంగా మిగిలిపోయాయి. ఏమిటని సర్పంచ్లను ప్రశ్నించగా నిధులు లేక నిలిచిపోయాయని వారు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాలను ప్రస్తుత ప్రభుత్వం నిధులను ఇచ్చి ప్రారంభోత్సవం చేస్తారా లేదా అనే సందిగ్ధంలో సర్పంచులు ఉన్నారు. అప్పులు చేశాము నిర్మించాం నిధులు సరిపోకపోవడంతో నిలిచిపోయాయని ఆయా గ్రామ సర్పంచులు తెలిపారు. మరికొన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయి గత ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడంతో ఆ గ్రామపంచాయతీలు ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. సర్పంచుల కాలంతో ఈ నెలలో ముస్తుండడం తో అద్దె చెల్లిస్తారు అనే సంక్షిప్తంలో ఉన్నారు. మరి కొన్ని గ్రామాలలో స్థలం లేకపోవటంతో ప్రభుత్వ స్థలం ఉన్నచోట ఊరుకు ఆమడ దూరంలో పంచాయతీ భవనాలను నిర్మించారు. మందుబాబులకు అడ్డగా మారుతున్నాయి.

బాలానగర్ ఉమ్మడి మండలంలో 31 గ్రామపంచాయతీలు 110 గిరిజన తండాలు ఉన్నాయి కేసీఆర్ ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడంతో కేవలం బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు 20 సరిహద్దు గ్రామాలు ఏర్పడ్డాయి నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ ఆదేశాల అనుసారం అన్ని పంచాయతీలలో పంచాయతీ భవనాలు నిర్మించడానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

• టీజేఎస్ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్‌గౌడ్



జోగులాంబ గద్వాల : తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సు పోస్టర్లను టీజేఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్‌గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు కేంద్రప్రభుత్వ వివక్షతపై రాష్ట్ర సదస్సులు సుదీర్ఘంగా చర్చించుట, కృష్ణాజిల్లాలో న్యాయమైన వాటా ఉద్యోగ విభజనలో తెలంగాణ వారిని సొంత రాష్ట్రానికి తెప్పించుట పెండింగ్‌లో ఉన్న రాష్ట్రస్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించి ఇచ్చుట రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణలో పెండింగ్ ఉన్న సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు జనవరి 21 మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. నియంతను గద్దెదించిన తెలంగాణ ప్రజలకు జేజేలు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో జోగులాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ జన సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ జేఏసీ నాయకులు ఆర్ రామ్మోహన్ , తెలంగాణ జన సమితి కో కన్వీనర్ వీరభద్రప్ప , తెలంగాణ జన సమితి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా , తెలంగాణ జన సమితి నాయకులు మధు, రాజు , ఇస్మాయిల్ , వివిధ మండలాల నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి : సీపీఐ



ఆత్మకూరు : మక్తల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు, జిల్లా కార్మిక సభ్యులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మక్తల్‌లో ఆయనను శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయంపై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విజయరాములు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్త పొత్తులో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో సీపీఐ కార్యకర్తలు శ్రీహరి గెలుపు కోసం పనిచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐకి సహాయ సహకారాలు అందించాలని కోరామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల కోసం విన్నపాలు, తప్పని పరిస్థితి అయితే పోరాటాలు తప్పమన్నారు. సీపీఐ ఎప్పుడు ప్రజల గొంతుకగా నిలుస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలో లేనిరేషన్ కార్డులకు జిల్లాలో రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు వచ్చాయని కొత్తరేషన్ కార్డులు, అర్హులకు పింఛన్లు, సాగునీరు, రోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, భాస్కర్, నరసింహ శెట్టి, మల్లేష్, కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో ముగ్గుల పోటీలు

- విజేతలకు బహుమతుల ప్రదానం



పెబ్బేరు : తెలుగు పండుగ సంక్రాంతి అనగానే మనకు మొదట గుర్తొచ్చేది ముగ్గులు. ఆదివారం సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్‌లో పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి హాజరై స్థానిక నాయకులతో కలిసి ముగ్గురు పరిశీలించారు. ఈ ముగ్గుల్లో మొదటి విజేతగా సుమిత్ర, చంద్రకళ, రెండో విజేతగా భాగ్యలక్ష్మి, సుజాత మూడో విజేతగా నిహారిక, కావ్య, నాలుగో విజేతగా మన్యమ్మ రాధ ఐదవ విజేతగా అలివేలమ్మ, శిరీషలు నిలిచారు. విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకట రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ సాగర్, గంధం రాజు కొంతం దయాకర్ రెడ్డి, గంధం రంజిత్ కుమార్, జగదీష్ రెడ్డి, రాములు యాదవ్, మాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సునీలు, సర్వేశ్, షకీల్, శివ సాయి జాంగిర్, సాయి గౌడ్, డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.

ఘనంగా భోగి

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం భోగి మంటల వేడుకలను మండల ప్ర జలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు మోహన తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో చనిపోయిన వ్యక్తిని..
స్వగ్రామానికి తెచ్చేందుకు ఏర్పాట్లు : ఎమ్మెల్యే

వనపర్తి రూరల్ : వనపర్తి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గట్టు ఎంకన్న కుమారుడు ఉన్నత చదువుల కోసం డిసెంబర్ 28న అమెరికాకు వెళ్లాడు.. శనివారం రోజు రాత్రి దినేష్ 23 భోజనం చేసి పడుకున్న అతను నిద్రలోనే మృతి చెందాడని, ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి విద్యార్థి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడానని , దేహాన్ని సొంత గ్రామం చేర్చేందుకు కావలసిన ఏర్పాట్లను అత్యవసరంగా చేయిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



నవతెలంగాణ 2
వనపర్తి
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

విజేతలకు బహుమతుల ప్రదానం



గట్టు : మండలంలోని బల్గేర గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో బాగంగా పాఠశాల విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు మండలం జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతునాయుడు హాజరై మాట్లాడారు. ముగ్గులను పరిశీలించి మొదటి బహుమతిని నర్సమ్మనాలుగో తరగతి , రెండవ బహుమతి మౌనిక నాలుగో తరగతి , మూడో బహుమతి కవితకి ప్రదానం చేశారు. బహుమతుల దాతలుగా ఎం వే ఫౌండేషన్ సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ బొజ్జయ్య నాయుడు సలహాదారులు బాసు గోపాలు నాయుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్, నాగరాజు, జయన్న, వీరన్న, శంకర్, టీచర్స్, వీరేష్, రాముడు, నర్సింహులు, రాము, ఉరుకుందు, వీరేష్, గ్రామ యువకులు, విద్యా వలంటీర్. చిరంజీవి, ఎం డీస్ ఫౌండేషన్ కార్యకర్త బాసు నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అమలయ్యేదెప్పుడో..?

• మార్గదర్శకాలు లేకుండానే..
'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ
• ఆందోళనలో ప్రజలు
• గ్యారంటీల అమలుపై అనుమానాలెన్నో...?
• పథకాల అమలుపై ప్రజల ఎదురుచూపు..!




ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజాపాలన పేరిట స్వీకరించిన దరఖాస్తు దాదాపు రాష్ట్ర మొత్తం కోటి 25 లక్షలు ఉన్నట్టు అంచనా. ఎన్నికల ప్రచారంలో పేర్కొన్న విధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించడం జరిగింది. వాటిని అమలులోకి వందరోజుల్లో తీసుకొస్తామని తెలియజేశారు. అందుకు ఆదరబాదరగా మార్గదర్శకాలు లేకుండానే ప్రజల నుంచి ప్రజాపాలన పేరిట డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీ కేంద్రాలలోని వార్డులలో, గ్రామ పంచాయతీలోనూప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా ఆరు గ్యారంటీలు పథకాలకు సంబంధించి ప్రభుత్వం దరఖాస్తు ఫారం ని రూపొందించి ప్రజలు నుంచి స్వీకరించడం జరిగింది .వనపర్తి జిల్లాలో జిల్లా మున్సిపాలిటీతో పాటు 319 గ్రామపంచాయతీలలో దాదాపు 1,60,000 పైగా దరఖాస్తు వచ్చినట్లు అంచనా. దరఖాస్తులు లో పేర్కొన్న విధంగా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయుత వంటి పథకాల కు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరిగింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థిక సహాయం అందిస్తామని, అదేవిధంగా రేషన్ కార్డు కలిగే కలిగిన ఒక కుటుంబానికి రూ.500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొ న్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఐదు లక్షల ఆర్థిక సాయం అందించడం ,గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందివ్వడం ,చేయుట పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు ఇవ్వడం వంటి వాటిపై దరఖాస్తుల స్వీకరించడం జరిగింది . వీటితో పాటు రేషన్ కార్డులు తదితర సమస్యలపై దరఖాస్తుల స్వీకరించారు. ఆత్మకూరు మండల పరిధిలో 13 గ్రామ పంచాయతీలలో 6,549 ప్రజాపాలన దరఖాస్తులు ము ఖ్యంగా ఐదు గ్యారంటీల సంబంధి ంచినవి, మిగతావి 2601 ఇలా మొత్తం 9,158 దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం .ఆత్మకూరు మున్సి పాలిటీలోని 10 వార్డులలో కలిపి 4,742 దరఖాస్తులు, వీటిని మునిసిపల్ కార్యాల యంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. గ్రామపం చాయతీలలో స్వీకరించిన దరఖాస్తులకు మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. అయితే దరఖాస్తుల స్వీకరణకు ఎంపిక, ఆచరణ, అమలు, సంబంధించి ముందుగానే మార్గద ర్శకాలు లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు.. కానీ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నాయి, వారు ఏమి కోరు కుంటున్నారనే విషయాన్ని తెలుసు కోవడానికి ప్రభుత్వానికి కొంతవరకు ఉపయోగపడిన , పథకాలు అమలు ఆచరణలో మాత్రం అన్ని గ్యారెంటీలు అమలు చేయడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతుబంధు సహాయం పెంచడంతో రూ. 10000 కోట్లు , విద్యుత్తు మినహాయింపువల్ల రూ. 5000 కోట్లు ఇలా అనేక విషయాలపై దాదాపు రూ.50 వేల కోట్లు అవసరం పడ తాయని అంచనా. అయితే ప్రస్తుతం రాష్ట్రం 6,12,343 కోట్ల అప్పులో ఉన్నది, అయితే ఇట్టి పథకాలను అమలు చేయడానికి అధిగమించడానికి మరి కొత్తగా అప్పు చేయవలసిందేనని, లేదా ఉన్న పన్నులు పెంచడం లేదా కొత్త పన్నులు వేయడం లాంటివి చేయవలసి వస్తుందని పలువురు అభిప్రాపడుతున్నారు. కానీ అలా చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకం వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలను అమలు చేయడానికి కత్తి మీద సాములాంటిదే. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 48 గంటల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, ఆరోగ్య భీమా పెంపు వంటివి అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ప్రభుత్వానికి భారం పడనుంది. మిగిలిన వాటి ఎంపిక కాకు ఇటీవల ప్రభుత్వం గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామని గ్రామాలకు అధికారులు

వచ్చి ఎంపిక చేస్తారని తెలియజేస్తుంది. మరి వాటిని ఎప్పుడు పూర్తి చేస్తుందో చూడాలి మరి. సమయం మాత్రం ఇదివరకు ప్రచారంలో పేర్కొన్న విధంగా వంద రోజులలో అమలులోకి తీసుకొని వస్తామన్నా హామీ ఇప్పటికే నెల రోజులు గడిచిపోయింది. ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేసి ,ఇక ఎంపిక ఎలా చేస్తారు! ఎవరికి ఇస్తారు !అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తారా! ప్రస్తుతం ఎన్ని పథకాలు అమలు చేస్తారనే దాని పై ప్రజలు ఎదురుచూస్తున్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం : మంత్రి జూపల్లి



వనపర్తి : క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడుతాయని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అ న్నారు. ఆదివారం పాన్ గల్ మండలం కేతేపల్లి గ్రామంలో నేషనల్ లెవల్ మహిళ, పురుషుల నెట్ వాలీబాల్ చాంపియన్ షిప్ టోర్నీని మంత్రి జూపల్లి ప్రారంభించారు. క్రీడాకారుణీలను పరిచయ కార్యక్ర మంలో పాల్గొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి ఉత్సాహం నింపారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ మారిన సమాజంతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోయి, సెల్‌ఫోన్‌లకు



అత్తుకుపోయి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు, వాకింగ్, వ్యాయామం తదితరాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యం గా ఉంటే దేన్నైనా సాధించ వచ్చని తెలిపారు. ఫిట్నెస్ ఉన్న వారికి స్థానిక ఎన్ని కల్లో పోటీపడే అభ్యర్థులకు టికెట్ కేటాయిస్తామని చెప్పడంతో సభలో నవ్వులు విరిసాయి. మరోవైపు యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడాకారులు ఆటల పోటీల్లో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు.

కోటకొండలో సంక్రాంతి క్రీడలు ప్రారంభం



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో ఆదివారం డీవైఎఫ్ఐ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి కీడలు ప్రారంభమయ్యాయి. ఈక్రీడలను ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బీ. రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూరి రాములు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం ప్రారం భించారు. సంక్రాంతి క్రీడల ప్రారంభోత్సవ సభకు రైతు సంఘం జిల్లా నాయకులు దస్తప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువకులు అనేక దూరాలవాట్లకు బానిసలుగా మారుతున్న తరుణంలో డీవైఎఫ్ఐచ, ఎస్ఎఫ్ఐ వంటి అభ్యుదయ సంఘాలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా నాయకులు బాలప్ప, కాశప్ప, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, యూ టీఎఫ్ జిల్లా నాయకులు వీ.భాస్కర్, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బాలకృష్ణ గుండెగారి నరేష్, కాశప్ప వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.భీమేష్ , ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్, జగదీష్, మేస్త్రీల సంఘం మన్యం, క్షేత్ర సహాయకులు క్షేత్ర సహాయకులు సంఘం డీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మాని.. రోడ్డు విస్తరణపై దృష్టి సారించండి

• పురపాలకవర్గానికి
కాంగ్రెస్ నాయకుల సూచన



పెబ్బేరు : ప్రజా సమస్యలు విన్నవించడానికి వస్తే కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం మానుకొని రోడ్డు విస్తరణ పనులపై పురపాలకవర్గం దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఆదివారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ఎల్ల స్వామి, కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, ఎండీ షకీల్‌లు మాట్లాడారు. మొన్నటి కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు అడ్డు తగిలారని విమర్శించడం సరైందికాదన్నారు. కౌన్సిల్లో సంత స్థలంపై ఎమ్మెల్యే మేఘారెడ్డి , కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వస్తే నిందలు వేయడం పుర పాలకవర్గం మాను కోవాలని అన్నారు. రోడ్ల విస్తరణ పనులు ఎక్కడి కక్క డ అస్తవ్యస్తంగా ఉండి రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని, వాటి పనులను పురపా లకవర్గం పట్టించుకోవడంలేదని విమర్శించారు. పెబ్బేరుకు ఆదాయాన్నిచ్చే సంత స్థలంపై పదేపదే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 16 ఎకరాల స్థలం కేటా యించారని,పాలకవర్గం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన 30 ఎకరాల పంతొమ్మిది గంటలకు భూమి సంతకు చెందాలని, అందుకు పుర పాలకవర్గం తీర్మానం చేసి ఎమ్మెల్యే మేఘారెడ్డికి, కలెక్టర్ కు ఇవ్వాలని మొత్తం స్థలం అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఎమ్మెల్యేకు అవగాహన లేదు అనడం సిగ్గు చేటు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిరం జన్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఓడించిన ఘనత ఎమ్మెల్యే మేఘారెడ్డికి దక్కిందని, అది జీర్ణించుకోలేక లేనిపోని మాటలు మాట్లాడడం పురపాలక వర్గానికి తగదన్నారు. పురపాలకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, వాటిపై దృష్టి సారించి పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పురపాలక వర్గానికి సూచించారు. డ్రైనేజీ నిర్మాణాల పేరుతో రాళ్ల మట్టిని అమ్ముకున్న ఘనత పురపాలక వర్గానిదేనని, పాలకులు మీరే.. కాంట్రాక్టర్లు మీరే అని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి, రాములు యాదవ్, శివ సాయి, సర్వేశ్వర్, రాములు, సునీల్ సాయి తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌లో కవలలకు జన్మనిచ్చిన తల్లీ

- తల్లీ,బిడ్డలు క్షేమం

ఆత్మకూరు : అంబులెన్స్‌లో అంబులెన్స్‌లో పండంటి ఆడబిడ్డలకు (కవలలు) ఓ తల్లీ జన్మనిచ్చిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని అమరచింత గ్రామానికి చెందిన అంజనమ్మ పురిటి నొప్పులు రాగా స్థానిక అమరచింత డీఎంఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో చేరారు. ఆమెను పరీక్షించిన వైద్యులు జిల్లా ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. వెంటనే ఆమెను తెల్లవారుజామున వనపర్తి జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా పురటి నొప్పులు అధికమై, అంబులెన్స్‌లోనే కవలలకు (ఆడబిడ్డలు) జన్మనిచ్చింది. ఇద్దరు కవల పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు 108 టెక్నీషియన్ యశోద, పైలెట్ యోగేశ్వర్ తెలిపారు. అనంతరం తల్లి బిడ్డలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్‌గా లక్ష్మణ్



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు(ఏం ఏస్ పీ) మహాజన సోషలిస్టు పార్టీ వనపర్తి జిల్లా కన్వీనర్‌గా లక్ష్మణ్ ఎంపికయ్యారు. ఈ ఎంపికను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు.. జిల్లా కమిటీ ఏం ఏస్‌పీ జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధంగా రాజకీయ పార్టీగా రాజకీయాల్లో ఎదిగేందుకు ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీని మందకృష్ణ మాదిగ స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అజ్జపాగ లక్ష్మణ్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఎల్ 6 క్రికెట్ విజేత సన్‌రైజర్స్

• నగదు, షీల్డ్‌ల బహుమతుల ప్రదానం



పెబ్బేరు : ఎంపీఎల్ 6 విజేతగా సన్రైజర్స్ నిలిచింది. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని తోమలపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఏడు జట్లు పాల్గొన్నాయి. ఎంపీఎల్ 6 క్రికెట్ పోటీలలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో సన్రైజర్స్, బుల్లెట్ రైడర్స్ జట్లు తలపడ్డాయి. బుల్లెట్ రైడర్స్ టాస్ గెలిచి సన్రైజర్స్‌కు బ్యాటింగ్ ఇవ్వడంతో 10 ఓవర్లలో 84 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. 85 పరుగుల లక్ష్యంతో బాలిలోకి దిగిన బుల్లెట్ రైడర్స్ 10 ఓవర్ల లో కేవలం 50 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. గెలుపొందిన క్రికెట్ జట్లకు బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా సన్రైజ్ టీంకు రూ. 20,000లు దాతలు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అందజేయగా, రెండో బహుమతిగా బుల్లెట్ టీంకు రూ.15వేల రూపాయలు రాముడు, మూడో బహుమతిగా రూ.10వేలను రాంబాబు అందించారు. మూడు గంటలకు ఫీల్డ్ లను మాజీ సర్పంచ్ కీర్తిశేషులు నరేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంక్రాంతికి క్రీడలు జరపడం వస్తుందని గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ మధు, కే. రాముడు, మొగులన్న ధర్మారెడ్డి, లాలు, ఈ. రామన్ గౌడ్, మదు, శేఖర్, ముష్టి రాముడు, కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయవంతమైన ఓటరు నమోదు

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామియా మస్జిద్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఓటరు నమోదు, సవరణల ప్రక్రియ కార్యక్రమం విజయవంతమైనట్లు నిర్వాహకులు పూల వ్యాపారి, కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖాదర్ తెలిపారు. ముస్లిం మైనారిటీ యువతి, యువకులు, వెనుకబడిన వర్గాలు నిరక్షరాస్యులకు సౌకర్యవంతంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా జామా మస్జిద్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు టెక్నికల్ టీంను రప్పించి ఓటర్ నమోదు ప్రక్రియతో పాటు తప్పుల సవరణలు, ఫోటోల మార్పు తదితర ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఈ శిబిరంలో అంచనాలకు తగ్గ ఓటర్ నమోదు కార్యక్రమం విజయవంతమై నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం వరకు ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమం లో ఖాజా బాబా, అబ్దుల్లా, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న108 సిబ్బంది





నవతెలంగాణ-తెలకపల్లి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 అత్యవసర సేవల సిబ్బంది వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామానికి చెందిన వేపూరి ధర్మయ్య ఆదివారం తన ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ వెళుతుండగా తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుమీద పడి అతడు తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న 108 అత్యవసర సేవల సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్, పైలట్ రాముడు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వేపూరి ధర్మయ్యకు ప్రథమ చికిత్స చేసి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ధర్మయ్య దగ్గర ఉన్న ఒక మొబైల్ ఫోను, బైకు తాళం, నగదు రూ.76,500 నగదును అతని భార్యకు జిల్లా వైద్య డ్యూటీ డాక్టర్లు, అధికారులు, సిబ్బంది, పోలీసుల సమక్షంలో అప్పజెప్పి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు అత్యవసర సిబ్బంది అయినా ఈఎంటి శ్రీకాంత్, పైలట్ రాముడులను అభినందించారు.

మానవత్వం చాటుకున్న బాటసారి



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం రాకొండ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఏపూరి ధర్మయ్య తండ్రి రాములు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామాని కి చెందినవారు రోడ్డు ప్రమాదానికి గుర య్యారు. వారి నీ గమనించిన బాటసారి 108కు సమాచారం అందించి మానవత్వం చాటుకొని వారి దగ్గర రూ.76,500, ఒక సెల్ ఫోను 108 సిబ్బందికి అందజేశారు. పైలట్ రాములు, ఈఎంటి శ్రీకాంతు తెలిపారు.

'గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి'



వెల్దండ : క్రీడాకారులు ఆటల పోటీలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని కొట్ర గ్రామ సర్పంచ్ పోనుగోటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో షాంపూరి అంజమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలను సర్పంచ్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలతో ప్రధానంగా యువకులలో దేహ దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసాన్నిస్తా యన్నారు. మొదటి బహుమతి షాంపుర అంజమ్మ జ్ఞాపకార్థం రూ.5వేలు, ద్వితీయ బహుమతి బాధపెల్లి అశోక్‌గౌడ్ రూ.3వేలు 16వ తేదీ ఫైనల్ మ్యాచ్ తర్వాత అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు చందు, సత్యం, రాజు, గణేష్‌గౌడ్, నాయకులు సత్యనారాయణ, దశరథ యాదవ్, సర్దార్, సైదులు, నంద, అంజి పాల్గొన్నారు.

57 ఉపకులాల అధ్యక్షుని నియామకం



బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన వస్పరి రాము నాగర్‌కర్నూల్ జిల్లా 57 ఉప కులాల అధ్యక్షులుగా జాతీయ నాయకులు వెంకటేష్ మోచి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా వస్పరి రాము మాట్లాడుతూ ఈ జిల్లాలో ఉన్న 57 ఉపకులాల అభ్యున్నతికై తన వంతు కృషి చేస్తానని వారి సమస్యలను నా దృష్టికి వచ్చిన వెంటనే తక్షణమే పరిష్కరిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని వారు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుటకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. నేటికీ ఈ ఉపకులాలు విద్యకు వైద్యానికి ఆమడ దూరంలో ఉన్నారని ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకమైనా వీరికి అందడం లేదని ఈ జిల్లాలో ఉన్నటువంటి 57 ఉపకులాల ప్రజలను గుర్తిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే ఈ పథకమైన వారికి చేరే విధంగా కృషి చేస్తానన్నారు. నాకు ఇచ్చిన గౌరవాన్ని జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా భోగి పర్వదిన వేడుకలు



తెలకపల్లి : మండల కేంద్రంలో పరిసర గ్రామాలలో మకర సంక్రాంతి పర్వదిన వేడుకలలో భాగంగా మొదటి రోజు ఆదివారం భోగి పర్వదిన వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భోగి మంటల వేడుకలతో ప్రారంభమయ్యాయి. చిన్నారులు మహిళలు తమ ఇళ్ల ముందు రంగు రంగులతో వేసిన ముగ్గులు అలరించాయి. భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు మొత్తం మీద మండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, చిన్నారులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ముందుడాలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుమ్మకొండ గ్రామం లో ఆదివారం సంక్రాంతి పండుగ సంబురాల సందర్భంగా గ్రామ యువకుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడలతో క్రమశిక్షణ పట్టుదల పెరుగుతుందని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో బంగారు అవకాశాలు లభిస్తాయని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ముందుండాలన్నారు. గ్రామీణ స్థాయిలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. క్రీడాకారు లు ఆత్మస్థైర్యంతో పాల్గొని గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు హర్షవర్థన్ రెడ్డి, దానం బాలరాజ్, దామోదర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, మాధవులు, బెన్నీ, భైరపాగ రాజు, బంగారయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.



అంతరిస్తున్న మత్స్య సంపద

- చేపల రకాల కనుమరుగు
- మత్స్యకారుల బ్రతుకులు నిర్వీర్యం
- ఆంధ్ర, కొవ్వూరు, బంగారుపాలెం మత్స్యకారులు
- లక్షల కొద్ది చేపలు వదులుతున్న తెలంగాణ ప్రభుత్వం
- ఆంధ్రా మత్స్యకారుల దళారులకు బోజ్యం
- వలసతో చేపలు పడుతున్న తెలంగాణ మత్స్యకారులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ ప్రాంత సమీపంలో కృష్ణానదిలో వేల సంఖ్యలో చేపల రకాలు ఉండేవి. అవి నేడు కనిపించడం లేదు. అందుకు గల కారణం అలవి అనే భయంకరమైన ఒక వల. ఈ వల సముద్రాలలో ఆంధ్ర వాళ్ళు వినియోగిస్తారు. అలాంటిది కృష్ణానదిలో వేసి చేప విడిచిన జనతో సహా ఒడ్డుకు ఈడ్చి ఒడ్డున పడేస్తున్నారు. ఆంధ్ర మత్స్యకారులు కృష్ణానదిలో ఎప్పుడైతే వీరు చేపలు పట్టడం మొదలు పెట్టారో నాటినుండి చేప సంపద పూర్తిగా అంతరించిపోవడానికి పూర్తి కారకులు వీరే. వీరిని నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారు. వీళ్ళ నియంత్రించే వారు ఎవరు? మరో ప్రత్యామ్నాయం ఉందా ప్రకృతి అభిమానులు దీనిపైన స్పందించాల్సి ఉంది.

సాలువలలతో జీవనం...

కృష్ణానది పరివాహక ప్రాంతం వెంట గతంలో కృష్ణానదిలో ఈ ప్రాంత మత్స్యకారులు సాలువలలతో చేపలు పట్టి జీవనం కొనసాగించేవారు. వారానికి ఒక రోజు కొల్లాపూర్ ప్రాంతానికి వచ్చి వారానికి సరిపడా సరుకులు తీసుకుని అక్కడే ఉండి చేపలు పట్టేవారు. అలాంటిది కాలక్రమేనా కొంతమంది దళారులు కుమ్మక్కై ఆ ప్రాంతంలోని సాలువులలు వేసుకుంటూ జీవిస్తున్న మత్స్యకారులపై తగాదాలు పెడుతూ కృష్ణానదిలో మునిగిన భూమి మాది అంటే మాది అంటూ ఘర్షణలు సృష్టించి విభేదాలు తెచ్చి నాయకుల అండల దండలతో సాలు వలలతో పడుతున్న మత్స్యకారుల జీవితాలపై ఉక్కుపాదం మోపారు. ఆంధ్ర నుండి కొవ్వూరు, బంగారుపాలెం మరికొన్ని ప్రాంతాల నుండి రాటు తేలిన సముద్రంలో పట్టే మత్స్యకారులను తీసుకువచ్చి అలివి వలలతో 24గంటలు ఉదయం, రాత్రుల వేళల్లో రహస్యంగా చేపలను పట్టించి ట్రాన్స్ఫోర్ట్ చేస్తున్నారు. స్థానిక ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు వారితో పోటీ పడలేక ఆర్థికంగా చితికిపోయి వారిని ఎదిరించలేక వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లి చేపల వేట కొనసాగించుకుంటున్నారు. ఈ దళారులను నివారించేందుకు మత్స్యశాఖ అధికారులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చిన క్షణాలలో దళారులకు ఇన్ఫర్మేషన్ వెళ్లి వాళ్ళు జాగ్రత్త పడుతున్నారు. నామమాత్రంగా ఎవరినో ఒకరిని పట్టుకొని కేసులు చేయించి చేతులు దులుపుకుంటున్నారు.



తెలంగాణ అధికారుల పరిస్థితి...

అలవి వలల నిషేధ చట్టం ఉన్న వాటిని మత్స్యశాఖ అధికారులు గాలికి వదిలేసి తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తూ మధ్య దళారీలు, అధికారులు ఒప్పందాలు చేసుకొని వీటిని గాలికి వదిలేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. దళారులకు డబ్బు అధికారులకు నజరానా ఈ ఒప్పందమే మత్స్యకారుల జీవితాలు అంధకారంలోకి నెట్టాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వ మంత్రి కృష్ణారావు శ్రద్ధ వహించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. ముఖ్యంగా మత్స్య శాఖ అధికారులు కొల్లాపూర్ లోనే అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ స్పెషల్ టీంను ఇక్కడే ఉండే విధంగా ఏర్పాటు చేసి 24గంటల్లో ఎప్పుడైనా దాడులు నిర్వహిస్తే కాస్త మెరుగుపడే అవకాశం ఉంటుందని, వీరితోపాటు పోలీస్ శాఖ, అటవీ శాఖ అధికారులను కూడా పూర్తి గా సమన్వయం చేస్తూ ప్రత్యేక అధికారాలు కల్పిస్తే ఈ దళారి వ్యవస్థకు ముగింపు పలికే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మత్స్యసంపద కాపాడుకోవాల్సిన అవసరం ఉంది...



కృష్ణానది వెంట అలవి వలలతో వేటాడడం అందరికీ తెలిసిన విషయమే. కానీ ఈ విషయంలో మత్స్యశాఖ, పోలీసు అధికారులు, ఆటవి అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ అలివి వలలు యదేచ్చగా కొనసా గుతున్నాయి. సాధారణ మత్స్యకారుడు బ్రతక లేకపోతున్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-శివ వర్మ, సీపీఐ(ఎం) మండల నాయకులు

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి...



మత్స్య సంపద కొల్లగొట్టడం అంతరించిపోవడానికి అలవి వలలే కారణం కొంతమందిని కూడా అమాయకులను తెచ్చి బానిసలుగా అలివి వలలు లాగేందుకు ఉపయోగించబడుతున్నారు. పని చేయని వారిని కొడుతూ హింసలు పెడుతున్న ఘటనలు గతంలో పేపర్‌కి వచ్చాయి. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు ఎందుకు వీరిపై చర్యలు తీసుకోవ డం లేదు. అధికారులు ఉక్కు పాదం మోపనంతవరకు ఈ ఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయి.

-డి. ఈశ్వర్, సీఐటీయూ జిల్లా నాయకులు

మహిళల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత

నవ తెలంగాణ-కందనూలు

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత అన్నారు. ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో 23వ వార్డులో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నిరంతరం ఇంటి పని, వంట పనికి పరిమితం అయ్యారని వారి ప్రతిభను వెలికి తీసేందుకే ఇటువంటి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని పట్టించుకునే పరిస్థితులలో ప్రభుత్వాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిమ కాలం నుండి కూడా మహిళలు ఈ సమాజ పురోగమనానికి నాంది పలికారని చరిత్ర చెబుతున్నదని కానీ నేటి సమాజంలో మహిళలను చిన్న చూపుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఏ రంగంలో కూడా వెనుకబడి లేరని ఈ విషయాన్ని గమనించి మహిళలందరూ భవిష్యత్తు నిర్మాణానికి పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జయ, అనిత, సువర్ణ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్ : ఐద్వా మహిళా సంఘం, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట పట్టణంలోని మహేంద్రనగర్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. మొదటి బహుమతి బుద్ధుల రాజేశ్వరి, రెండవ బహుమతి అఖిల, మూడవ బహుమతి శిల్పకు ముగ్గులు వేసిన అందరికీ కన్సలేషన్ బహుమతులు అందశారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.పార్వతమ్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గుల పోటీలు, హరిదాసులు ఇండ్ల ముందుకు వచ్చి పాటలు పాడడటం, గంగిరెద్దుల ఆటలు ఆడడము, పేడతో చేసిన గొబ్బెమ్మలను ఇండ్ల ముందు పేర్చడము ఇవన్నీ సంక్రాంతి పండుగకు శుభ సూచకాలన్నారు.



ప్రస్తుతం ఉన్న సమాజంలో మహిళల కోసం ఎన్ని చట్టాలు వచ్చినా ప్రభుత్వాలు ఆ చట్టాలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని, మహిళలపై నేటికీ హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలందరూ చైతన్యంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ రాజేశ్వరి, రక్షణ, జ్యోతి, అఖిల, ఆశ కార్యకర్తలు రజిత, శివ లీల, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు, శివ, శంకరయ్య, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదా కళ్యాణం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలో అతి పురాతనమైన వైష్ణవ ఆలయాల్లో ప్రాముఖ్యతను సంతరించుకున్నటువంటి నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురంలో వెలిసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో గోదా కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. నెలరోజుల పాటు ఆలయంలో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ వేడుకను నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త రంగాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదా కళ్యాణాన్ని వీక్షించి పునీతులయ్యారని పేర్కొన్నారు. గోదా కళ్యాణం సందర్భంగా గోవిందా నామస్మరణతో ఆలయం మర్మోగింది. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నరు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనాతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ గోదా కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీకారం పూడి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం గోదాదేవి కల్యాణోత్సవాన్ని అత్యంత రమణీయంగా, కమనీయంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి వందలాది మంది దంపతులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి దంపతులు, సందడి నరేందర్ రెడ్డి దంపతులు, సందడి దేవేందర్ రెడ్డి దంపతులు, సందడి సురేందర్ రెడ్డి దంపతులు, అనంత నరసింహారెడ్డి, వాసా ఈశ్వరయ్య, చంద్రారెడ్డి, గుబ్బ సత్యం, రాజశేఖర్, జక్‌పాల్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, శ్రీనివాసులు, వెంకట నారాయణ, రామకృష్ణ, అనురాధ, రామతేజ, తదితరులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ ఘట్టాన్ని ప్రధాన అర్చకులు ప్రత్యేక వ్యాఖ్యానంతో వివరించారు. వట్టెం బాలికల, మహిళల బృందం కోలాట నృత్య ప్రదర్శన, భజనలు, ఆహుతులను ఆకర్షించాయి. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. కల్యాణోత్సవం అనంతరం అందరికి అన్న ప్రసాద వితరణ చేశారు.





తిమ్మాజీపేట : వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల హరినామ స్మరణ.. వేలాది భక్తుల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సమీపంలో నరసన్న గుట్టపై ఆదివారం బ్రంహోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి గుట్ట పైకి నూతనంగా ఏర్పాటు చేసిన మెట్ల మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ ఆవరణంలో వందలాది జంటల సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. అంతకుముందు మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే దంపతులు సమర్పించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయాన్ని.. పర్యాటక కేంద్రంగా మారుస్తా

వనపర్తి రూరల్ : ప్రాచీనమైనటువంటి రంగనాథస్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తానని ,దేశ విదేశాల నుంచి భక్తులు వచ్చే విధంగా దీన్ని తీర్చిదిద్దే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం శ్రీరంగాపురంలోని రంగనాథ స్వామి ఆలయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి రంగసముద్రం ప్రధాన కాలువను పరిశీలించారు అనంతరం రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగసముద్రం ప్రధాన కాలువను పరిశీలించారు దీంతోపాటు జూరాలా కాలువలకు మరమ్మత్తులను చేయాల్సిన అవసరం ఉందని వాటిని కూడా చేయించి ప్రతి ఆయకట్టుకు చివరి రైతు వరకు నీళ్లు అందే విధంగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు



ధరూర్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం రాజీవ్ బీమా లిఫ్ట్ పంపింగ్ దగ్గర మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంబడి కాంగ్రెస్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దొడ్డి రామకృష్ణ, కొండపల్లి ఈశ్వర్, కొత్త గణేష్, ధరూర్ రవి తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీలోకి.. ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు



ఆత్మకూరు : మూడురోజుల అత్యంత పెద్ద పండుగ సంక్రాంతికి కూడా కాంట్రాక్టర్ కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు అందించకుండా కార్మికులను పస్తులు ఉంచడం సిగ్గుచేటని, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సదురు వెంకటయ్య ఏజెన్సీని రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) రాష్ట్ర కార్యదర్శి పీ. సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు కార్మిక వర్గ పోరాటాల సారథి ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ సమక్షంలో చేరారు.అనంతరం విస్తృత నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది. అనంతరం ఆసుపత్రికి చెందిన డాక్టర్ అంజలి చేతుల మీదుగా 2024 నూతన సంవత్సరం వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జనరల్ బాడీ సమావేశంలో పీ. సురేష్ మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వ వేతన బడ్జెట్ విడుదలకు సంబంధం లేకుండా ప్రతినెల కార్మికులకు వేతనాలు అందిస్తామని అగ్రిమెంట్ చేసుకున్న వెంకటయ్య ఏజెన్సీ గత సంవత్సర ఆగస్టు నుండి ఇప్పటివరకు దాదాపు 5 నెలల వేతనాలు పెండింగ్లో ఉంచితే కార్మికుల జీవనం సాగేది ఎట్లా అని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమం సకాలంలో వేతనాలు వేతనాల పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లిస్తున్నారో లేదో పర్యవేక్షించాల్సిన వైద్య శాఖ ఉన్నత అధికారులు కాంట్రాక్టర్ల కాసులకు కక్కుర్తి పడి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేస్తున్నారని మండిపడ్డారు.అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసిన కాంట్రాక్టర్లకు కేవలం నోటీసులు ఇచ్చే వరకు పరిమితమయ్యారు తప్ప సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం కార్మికులకు 15600 రూపాయలో పిఎఫ్ 3023 రూపాయలు, ఈఎస్ఐ 484 కటింగ్స్ పోను 12093 రూపాయలు కార్మికుల ఖాతాల్లో సగటు వేతనం సంబంధిత కాంట్రాక్టర్ వెయ్యాలని కానీ కేవలం 11000 చెల్లిస్తున్నారని, 12093 రూపాయల బేసిక్ వేతనంపై 12 శాతం కార్మికుల వాటా 13 శాతం యాజమాన్య వాటా చెల్లించాల్సి ఉండగా రెండు వాటాలు కలిపి కేవలం వెయ్యి రూపాయలపైనే చెల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. బహిరంగంగా ఇంత అవినీతి జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. జీవో నెంబర్ 21 తక్షణమే అమలు చేసి కనీస వేతనం 26 వేల రూపాయలకు ఆసుపత్రి కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.

ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక..

తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సి.లక్ష్మీనారాయణ శెట్టి,వెంకటేష్. అధ్యక్షులుగా ఎండీ సత్తార్, ఉపాధ్యక్షులుగా కె.బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఏ.చెన్నమ్మ, సహాయ కార్యదర్శిగా ఏ.పార్వతమ్మ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా యం.శ్రీకాంత్, కోశాధికారిగా ఏ.నాగమ్మ, సలహాదారుడుగా పి.భరత్, కమిటీ సభ్యులుగా మొహినిద్దీన్ బాల కృష్ణమ్మ,శైలజ, తిరుపతమ్మ, టి. బాల కృష్ణమ్మ మన్నెమ్మ అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్రీడలతోనే మానసికోల్లాసం..

– కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరాజయ్య



వీపనగండ్ల : క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వెంకట రాజయ్య అన్నారు కల్వరాల గ్రామంలో లిటిల్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి కబడ్డీ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభం చేశారు. క్రికెట్ మొదటి బహుమతిగారూ. 5000లు, రెండవ బహుమతిగా 3000, కబడీ రూ. 3000, రెండో బహుమతిగా రూ. 2000 వ బహుమతులకు వెంకట రాజయ్య సహకారం అందజేశారు. సంగినేనిపల్లి మండల స్థాయి వాలీబాల్ పోటీలు గ్రామంలో గ్రామంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, శరీర దారుఢ్యాన్ని పెంచుతాయని, యువకులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో, బొల్లారం, గోవర్ధనగిరి, పలు గ్రామాలలో ప్రజా నాయకులు క్రీడా పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,చక్ర వెంకటేష్ , డైరెక్టర్ పెంటయ్య, వార్డు నెంబర్ మద్దిలేటి, అఖిల్, నరసింహ , స్వామి, వడ్డే అంజి ,భాస్కర్ సాయిరాం, స్వాములు పాల్గొన్నారు.

'పాగుంటలో గడపగడపకు అక్షింతలు'

ధరూర్ : కేటీదొడ్డి మండలం పాగుంట గ్రామంలో ఆదివారం అయోధ్య రామయ్య అక్షింతలకు ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి గడపగడపకు రాములోరి అక్షింతల వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, రామ భక్తులు మాట్లాడుతూ శ్రీరాముడి ఆశీర్వాదంగా వచ్చిన పూజిత అక్షింతలను గడపగడపకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మన ఇంటిలోని పూజ మందిరంలో ఉంచి జనవరి 22వ తేదీ వరకు పూజించి వాటిని మనం వాటిని ఆశీర్వాదంగా తీసుకొని ఆరోజు సాయంత్రం ప్రతి ఇంటిలో 5 దీప ప్రమిదలను వెలిగించి శ్రీ రామనామం జపం చేయవలసిందిగా ప్రజలను కోరారు. ఆ సీతారామచంద్ర వారి కృపతో గ్రామ ప్రజలందరికీ ఆ రాముడి ఆశీర్వాదాలతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుడుని వేడు కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాషిణి విష్ణువర్ధన్ రెడ్డి , విశ్వహిందూ పరిషత్ సభ్యులు కృష్ణకాంత్, సీ. వీరేష్, తిమ్మప్పగౌడ్, రామ భక్తులు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



చాగదోణ పాఠశాలకు మహర్దశ

- రవాణా సౌకర్యానికి నోచుకోని గ్రామం
- సొంతూరిపై మమకారం చాటుకున్న ఎంపీపీ
- నిత్యం పాఠశాలలోనే, నిరంతర పర్యవేక్షణ
- అందరిని భాగస్వామ్యం నిధుల సమీకరణ





గట్టు : జోగులాంబ గద్వాల జిల్లాలో ఎక్కడ లేనివిధంగా పాఠశాలను గట్టు మండలంలోని చాగదాణ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు–మన బడి', 'మన బస్తీ–మన బడి'కార్యక్రమంలో పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల పాఠశాలను చూడడానికి తదితర గ్రామాల నుంచి నిత్యం రోజు విద్యార్థులు ప్రజలు వస్తూ ఉంటారని అక్కడున్న గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇక్కడ ఉన్నటువంటి పాఠశాల జోగులాంబ గద్వాల జిల్లాలలోనే లేదని గ్రామస్తులు అంటున్నారు . చాగదోణ ప్రభుత్వ పాఠశాల. ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌గా చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి దశలో ఈ పాఠశాల ఎంపికైంది. సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో మెరుగైన విద్య అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మనబడి కార్యక్రమం చాగదోణలో ఎంపీపీ జె.విజయ్ కుమార్ కృషితో విజయవంతమైంది. ఎక్కడలేని విధంగా చారకొండ గ్రామం పాఠశాల మాత్రం ఎంతో అభివృద్ధి చెందిందని గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు , పాఠశాల ఉపాధ్యాయులు అంటున్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చాగదోణ పాఠశాల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, తాగునీరు, గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్‌షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల కల్పన, హైస్కూల్ లో డైనింగ్‌హాల్, విద్యుత్తు సౌకర్యం, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటు వంటి పనులను పూర్తి చేశారు.తన ఊరి పాఠశాలకు అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులను, తన స్నేహితులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేశారు. వారి సహాయ సహకారంతో సైకిల్ స్టాండ్ ,గ్రీనరీ తదితర పనులను చేయించారు .పాఠశాల అభివృద్ధిలో భాగంగా ప్రతినిత్యం ఆయన దగ్గరుండి అన్ని పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం కింద నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు నిర్మించారుతరగతి గదుల్లో మరియు బయట విద్యుదీకరణ పనులు చేపట్టారుస్వచ్ఛమైన త్రాగునీటి కోసం మరియు హ్యాండ్ వాష్ కోసం వాటి ట్యాంక్ లను ఏర్పాటు చేశారుపాఠశాల భవనానికి పెద్ద, చిన్న మరమ్మతులు చేయించారు. పాఠశాల ప్రహరీ గోడ ఎత్తును పెంచి భద్రత కల్పించారు శిథిలమైన గదులకు కొత్త హంగులతో మరమ్మతులు చేయించారు ఉన్నత పాఠశాల కోసం డైనింగ్ హాల్ నిర్మించారు . విద్యార్థులు కూర్చోడానికి అన్ని తరగతి గదులలో డ్యూయల్ డెస్కు ఏర్పాటు చేశారు. పాఠశాల మొత్తం పెయింటింగ్ వేయించారు. అన్ని తరగతి గదుల్లో గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. కిచెన్ షెడ్లు నిర్మిస్తున్నారు. పాఠశాలలో విశాలమైన నడక దారులు(పాత్‌వే) ఏర్పాటు చేశారు. పాఠశాల గేటు(ఆర్చ్) కు కొత్త పెయింటింగ్‌తో రంగులద్దారు. పాఠశాల మొత్తం ఎంతో ఆహ్లాదకరంగా ఉండేలా గ్రీనరీలను, పార్కును ఏర్పాటు చేశారు. పాత భవనాలన్నింటికీ ఐదు లేయర్ల పూతతో వాటర్ ప్రూఫింగ్ ట్రీట్‌మెంట్ చేయించారు. ఒక్కొక్క తరగతి గదికి నాలుగు ఫ్యాన్లు, నాలుగు ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి నల్లాలను ఏర్పాటు చేశారు. బిల్డింగ్ యాజ్ ఏ లర్నింగ్ ఎయిడ్ కాన్సెప్ట్‌తో చిత్రాలు వేయించారు. అంగన్వాడీ భవనానికి వినోదాత్మక చిత్రాలతో పెయింటింగ్ వేయించారు. అంగన్వాడీ పిల్లల కోసం ప్లే స్కూల్ పరికరాలు ఏర్పాటు చేశారు. ఉన్నత తరగతుల్లో ముత్రపిండాలు, గుండె, మల్టిపులేషన్ చార్ట్, సౌరకుటుంబం వంటి చిత్రాలు వేయించారు ప్రాథమిక తరగతుల్లో జంతువులు, రంగులు, తెలుగు, ఆంగ్ల, అక్షరమాల, పండ్లు, కూరగాయాలు, నెలలు, వారాలు వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించేలా పేయింటింగ్స్ ఉన్నాయి.





నాణ్యమైన విద్య అందించేందుకు 'మన ఊరు – మనబడి'



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మన ఊరు- మన బడికి శ్రీకారం చుట్టారు. విద్యారంగాన్ని పటిష్ఠం చేసేందుకే మనఊరు మన బడి కార్యక్రమం. విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకోవాలని.. తామంతా సర్కారు బడుల్లో చదివిన వాళ్లం . సర్కారు బడుల్లో చక్కటి వసతులు కల్పిస్తున్నాం. నాకు విద్య పై.. ఊరి పైన ఉన్న మమ కారంతోనే దగ్గరుండి పాఠశాల అభివృద్ధికి నిరంతరం కష్టపడ్డా.

– విజయ్ కుమార్ ,ఎంపీపీ.

జోరుగా ఇసుక దందా..!

- పట్టనట్టుగా పోలీసు ,రెవెన్యూ అధికారులు
- అర్ధరాత్రి దొంగ చాటుగా ఇసుక తరలింపు



ఉండవల్లి : రియల్ ఎస్టేట్ రంగానికి మంచి డిమాండ్ ఉంది. భూములను ప్లాట్లుగా ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణాలు చేపట్టి సంపాధనే ధ్యేయంగా.. రియల్ ఎస్టేట్ దందా కొనసాగుతుంది. నడిగడ్డ ప్రాంతమైన అల్లంపూర్ చౌరస్తా సమీపంలోని అన్ని వ్యవసాయ భూములు. వ్యవసాయేతర భూములుగా మారి విస్తారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతుంది. రియల్ ఎస్టేట్లో ఇండ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఆ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక అవసరం. ఎలాంటి అనుమతి లేకుండా తుంగభద్రా నది నుంచి నది తీరంబడి గ్రామాల ద్వారా అర్ధరాత్రి వేళలో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది. డాక్టర్ ఇసుక పదివేల వరకు డిమాండు ఉంది. సామాన్యులకు ఇసుక దొరకక నిర్మాణాలు చేపటక గుడిసెల్లోనే నివసిస్తున్నారు. టిప్పర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అర్ధరాత్రి తెలంగాణలోకి వచ్చి వ్యాపారస్తులకు విక్రయిస్తున్న వారి వ్యాపారం మూడు పూవ్వులు.. ఆరు కాయలుగా మారింది. నడిగడ్డ ప్రాంతంలో అర్ధరాత్రి దొంగచాటుగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శలు లేకపోలేదు.

ఇసుకకు భారీ డిమాండ్..

సామాన్యుల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలంటే ఇసుక ఎంతో అవసరం అందరికీ తెలిసిన విషయమే. ఇసుక భారీగా డిమాండ్ ఉండడంతో సామాన్యులు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తప్ప సామాన్యునికి ఇసుక లభించక నిర్మాణాలు నిలిచిపోయాయి. ఎద్దు ల బండ్లకు కూడా డిమాండ్ ఉంది. బండికి రూ.1000 నుంచి 2000 దాకా వసూలు చేస్తున్నారు. రాత్రి వేళలో ఇసుక మాఫియా జోరుగా సాగుతుంది అది సామాన్యులకు దొరకని పరిస్థితి ఏర్పడింది.

పగటిపూట దంపింగ్.. రాత్రి తరలింపు..

తుంగభద్ర నది తిరగబడి గ్రామాల నుంచి పగటిపూట డంపింగ్ చేసుకొని రాత్రి వేళలో ఇసుకను తరలిస్తున్నారు. అధికారులకు అన్ని విషయాలు చెప్పి రాత్రి వేళలో తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల మధ్యవర్తులకు ఇసుకనే జీవనాధారంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జోరుగా ఇండ్ల నిర్మాణాలు..

రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఇంటి స్థలానికి మంచి డిమాండ్ ఉంది. సెంటు ఐదు లక్షలు నుంచి పది లక్షల వరకు డిమాండ్ ఉండడంతో ఇండ్లు నిర్మాణాలు కోన సాగుతున్నాయి. ఇంటి విలువ దాదాపు రూ. 50 లక్షల వరకు డిమాండ్ ఉన్నది. అమృత డెవలపర్స్ స్కందన కృష్ణ డెవలపర్స్ తులసి డెవలపర్స్ ఇతర రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వేలే ఎకరాలు నేడు వ్యవసాయ తర భూములుగా మారాయి. అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యమూలంగా నేడు వ్యవసాయ భూములు కరిగిపోతున్నాయి.

రోడ్లు దెబ్బతింటున్నాయి...

భారీ వాహనాల ద్వారా అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగడంతో రోడ్లన్నీ ధ్వంసమైపోయాయి. ప్రధాన రోడ్లు కూడా గుంతలు గుంతలుగా ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. భారీ వాహనాలు ఇసుకతో రావడంతో భారానికి మించిన భారం ప్రభావం వలన సమీపంలో తిరుగుతున్న రోడ్లన్నీ దెబ్బతింటున్నాయి. ఈ దుస్థితిని అడిగే నాథుడే కరువయ్యాడు. అధికారులు పట్టించుకోకపోవడం వలన వాహనాల రాకపోకలు ఇష్టాన్ని సారంగా మారింది.

అనుమతులు లేకుండానే నిర్మాణాలు..

ఇండ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.. ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణ కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్సు మైనింగ్ శాఖ అధికారుల నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసుకోవడం వంటి పనులు జరుగుతున్న పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోవడంతో బడా బాబులకు అనుకూలంగా మారింది.

ఇష్టాను సారంగా బోర్లు...

రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పుంజుకోవడానికి నీళ్లు ప్రధానం. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎటువంటి అనుమతి లేకుండా బోర్లు వేయించి భూగర్భ జలాలను అడుగంటేలా చేస్తున్నారు. ఇష్టానుసారంగా బోర్లు వేస్తూ వాల్టా చట్టాన్ని తూట్లు పొడుస్తున్నారు.

కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..

మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో అధికారులు లేనందువలన రాత్రి వేళ్ళల జరిగిన చీకటి దందాను అదుపు చేయలేక పోతున్నామని ఉండవల్లి తహసీల్దార్ వెంకట్రావు తెలిపారు. దీనిపైన జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని కోరారు.



10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ (కుమ్మరి వాడ) లో ఒక ఇంట్లో అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి చుట్టుపక్క ఇళ్ల నుంచి పీడీఎఫ్ రైస్ సేకరించి నిల్వ ఉంచినందున నమ్మదగిన వారి సమాచారం మేరకు.. నారాయణపేట పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి 20 బ్యాగ్‌లు దాదాపు 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకొని డిటి పంచనామా అనంతరం హనుమంతుపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.



ఉమ్మడి పాలమూర్ జిల్లాలో రామన్పాడు ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయండి

- రైతాంగం కోసం సత్వరం చర్యలు తీసుకోండి
- సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు
- రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి

వనపర్తి / మదనాపురం : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతాంగానికి ఖరీఫ్ పంట చివరి తడికి నీళ్లు అందించాలని, అందుకు అవసరమైన నీటిని రామన్ పాడ్ జలాశయం నుంచి విడుదల చేయాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటకు సరిపడా నీరులేక పంటలు ఎండిపోతున్నాయని , కనీసం చివరి తడికైనా నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, జలాశయంలో నీటి లభ్యతపై నీటిపారుదల శాఖ అధికారులను ఆరా తీశారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, పంట చివరి తడికి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జూరాల నుంచి రామన్ పాడ్ – గోపాల్ దిన్నె వరకు అమరచింత, ఆత్మకూర్, మదనాపురం కొత్తకోట, పెబ్బేరు, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుందన్నారు. బీమా ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తకోట, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుందన్నారు. అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్ట్ లో నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. దీంతో కనీసం చివరి తడికి నీరందించాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ పంట చివరి తడికి నీటిని విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేరువుకు చేపల వేటకు వెళ్లి.. తండ్రీ, కొడుకులు మృతి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి తండ్రీ, కొడుకులు మృతి చెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. హరిజనవాడకు చెందిన శివానంద్ (అలియాస్ రాజు) 58, ఆయన కుమారుడు రిషికేష్ (29)చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు తండ్రి శవం లభించింది కుమారుడి శవం కొరకు వెతుకుతున్నట్లు ఎస్సై తెలిపారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో నివసిస్తున్నారని శివానంద్‌కు భార్య రత్నమ్మ, ఇద్దరు కుమారులు , ఒక కుమార్తె , కుమార్తెకు పెళ్లి అయిపోయింది పెద్దవాడు రుషికేష్, రెండోవాడు దశరత్ , తండ్రీ, కుమారులు గత కొన్ని రోజుల క్రిందట వనపర్తికి వచ్చి వారి అన్నదమ్ములతో కలవడానికి వచ్చారని కుటుంబ సభ్యులు తెలిపారు.



సిఐ ఏడుకొండలుకు సన్మానం

నవతెలంగాణ -కోడేరు

పేదల విద్యా ప్రదాత, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ ఏడుకొండలు యాదవ్‌కుఆదివారం కోడేరు మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యువ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడుకొండలు కోడేరు యూత్ క్లబ్ సభ్యులు తిరుపతి యాదవ్, జగదీష్,మల్లేష్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి యువత, గ్రామ ప్రజలు విద్యార్థులు మేధావులు వచ్చారు.



ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరు కొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేసి సహాయ సహకారాలు అందిస్తానని మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ బెక్కేరీ సునీత రాజశేఖర రెడ్డి అన్నారు. ఇప్పపహాడ్ గ్రామంలో గ్రామ నడిబొడ్డున నూతనంగా నిర్మిస్తున్న శ్రీఆంజనేయ స్వామి దేవాలయ ని,ర్మాణానికి భూమి పూజ చేసి లక్ష 116 ల విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, మైసయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు



ఘనంగా భోగి సంబరాలు..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండ లంలోని అన్ని గ్రామాల్లో భోగి మంటలతో భోగి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపు కు న్నారు. ఆదివారం సంక్రాంతి పండగలో భాగంగా భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మాదారం సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ..భోగి మంటల సాక్షిగా ఉత్తరాయణ కాలంలో ప్రజలుఅందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. ఊరు కొండ మండల ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

యువత ఐక్యతకు క్రీడలు దోహదం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్
- తులేకలాన్‌లో సంక్రాంతి క్రీడోత్సవాలు
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్, నవచైతన్య యుజన సంఘం ఆధ్వర్యంలోక్రికెట్ టోర్నమెంట్
- తూలేకలాన్ గ్రామంలో గ్రామస్థాయి క్రీడ ఉత్సవాలు
- టోర్నమెంట్‌ను ప్రారంభించిన వెంకటేష్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

యువత ఐక్యతకు క్రీడలు దోహదం చేస్తాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగం ఇ వెంకటేష్ అన్నారు. తులేకలాన్‌లో సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురష్కరించుకుని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల సామూహిక ఐక్యతకు, సమాజ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని చెప్పారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమన్నారు. క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడాల విజయవంతం కోసం ముందుకు వచ్చిన దాతలు, ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కడిగాళ్ల భాస్కర్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శులు కిషన్, జగదీష్, డీవైఎఫ్ఐ సీనియర్ నాయకులు సామెల్, జంగయ్య, మహేష్, వంశీ, గణేష్, యాదగిరి, కుమార్, పవన్, కుమార్, అనిల్, ఉమేష్, ఉదయ్‌కిరణ్, చంటి, సందీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక దారుఢ్యం

- సిద్దాపూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

క్రీడలతోనే శారీరక దారుఢ్యం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డాక్యనాయక్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యెల్లారం రవీందర్ రెడ్డి, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ యెల్లారం నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసుల జంగయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ కే ఖాజా, మైనారిటీ నాయకులు ఎస్ కె జాఫర్ పాషా, నాయకులు యెల్లారం ప్రభాకర్ రెడ్డి, గోపాల్, యువకులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పల వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-తలకొండపల్లి

ఉప్పట చారిటబుల్ ట్రస్టు, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెకంటేశ్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య , వార్డు మెంబర్స్ శ్రీను, సరూప, వెంకటయ్య, కో ఆప్షన్ మెంబర్ యాదయ్య, రవికుమార్, దశరథ, మెకానిక్ వెంకటేష్ యాదవ్, నరసింహ, మల్లేష్, జంగయ్య సజు పాష, నవీన్ గుప్తా, యాదయ్య, జంగయ్య, కుమార్,రమేష్, కావలి కృష్ణయ్య, పద్మ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి





- భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల వేడుకలతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి
- ఇంటింటా పిండి వంటలు ఘుమఘుమలాడుతున్నాయి
- గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాలు, తీరొక్క ముగ్గులతో చూడముచ్చటి ఇంటి వాకిళ్లు
- మైసిగండి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- భోగి వేడుకల్లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్

నవతెలంగాణ-ఆమనగల్

తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైన పండుగ సంక్రాంతి. ఈపండుగకు రైతన్న ఇంట్లో నవధాన్యాల సిరులు కళకళ్లాడుతాయి. సంక్రాంతి పండుగ భోగభాగ్యాలు అందించేది కావడంతో ఈపండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది ఆంగ్ల సంవత్సరంలో తొలి పండుగ సంక్రాంతి మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఈ పండుగ చలికాలంలో రావడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆదివారం భోగి పండుగ కావడంతో పిల్లలు పెద్దలు భోగి మంటలు వేశారు. భోగి సంక్రాంతి కనుమ పండుగలతో లోగిళ్లన్ని సందడిగా మారాయి. మూడు రోజుల వేడుకలతో గ్రామీణ ప్రాంతాలు కలకాలలాడుతున్నాయి ఇంటింటా పిండి వంటల ఘుమఘుమలు, వాకిళ్లలో ముత్యాల ముగ్గులు, కొత్త అల్లుళ్ల రాకతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ఇంటి ముంగిట గొబ్బెమ్మలు, అక్కడక్కడ గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో సందడిగా మారాయి. ఆడపడుచులు ఇండ్ల వాకిళ్లలో ముత్యాల ముగ్గులు వేసి తీరొక్క రంగులతో నింపి చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. కాగా మొదటి రోజు భోగి రెండవ రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ పండుగను జరుపుకుంటారు.

ఇంటింటా పిండి వంటలు

పండుగకు వారం రోజుల ముందు నుంచి పిండి వంటలు తయారు చేస్తారు సకినాలు స్పెషల్ బియ్యం పిండి వాము ఉప్పుతో కలిపి సకినాలు తయారు చేస్తారు గారెలు పూస పిల్లలు అరిసెలు ఇలా పిండితో అనేక వంటకాలను ఇంటింటా చేస్తారు మాంసాహార ప్రియులు సజ్జలు నువ్వులతో చేసిన రొట్టెలను ఎంతో ఇష్టంగా నాటు కోడితో కలిపి తింటారు కొత్త అల్లుళ్ళు, బంధుమిత్రుల కలయికలతో సరదాగా గడుపుతారు.

ఇంటి ముంగిట గొబ్బెమ్మలు

ఇంటి ముంగిట్లో గొబ్బెమ్మలను పెట్టి అందులో నవధాన్యాలు పోస్తారు గొబ్బెమ్మకు గరకపోస గడ్డి, పువ్వు పసుపు కుంకుమలు పెట్టి అందంగా తయారు చేస్తారు. పండగ మూడు రోజులు ఇంటి ముంగిట తీరొక్క ముగ్గులతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.

పిల్లల గాలిపటాలు..

సంక్రాంతి వచ్చిందంటే పిల్లలకు మహా సరదా, దసరా తర్వాత పిల్లలు ఎక్కువగా ఇష్టపడే పండుగ సంక్రాంతి. ఎక్కువ శాతం పిల్లలంతా తమ అమ్మమ్మ వాళ్ళ ఇండ్లలోకి వెళ్లి సరదాగా గడుపుతారు పట్టణాల్లో ఉన్న వారంతా పల్లెలకు చేరుకుంటారు. నిత్యం పుస్తకాలు, ఆన్లైన్ క్లాసులతో కుస్తీపట్టీ అలసిన పసి హృదయాలు గాలిపటాలను ఎగురవేసి ఆనందిస్తారు. రంగురంగుల గాలిపటాలను పోటాపోటీగా ఎగురవేస్తూ కేరింతలు కొడతారు.

డూ డూ బసవన్న

అక్కడక్కడ కొన్ని గ్రామాలలో సన్నాయి పాటలతో గంగిరెద్దుల నృత్యాలతో డూ డూ బసవన్నలు ఇల్లిల్లు తిరుగుతూ ఇంటి యజమానులను ఆనందపరుస్తూ వారు ఇచ్చిన కానుకలను తీసుకుంటారు. మరి కొన్ని గ్రామాలలో హరిదాసు కీర్తనలు దర్శనమిస్తాయి. వారి వేషధారణ చూడముచ్చటగా ఉంటుంది. నడి నెత్తిపై చెంబు, తిరుమణి పట్టెలతో కాళ్లకు కంచు గజ్జలు కట్టుకొని గళ్ళు గళ్ళు మని శబ్దం చేస్తూ ఇండ్ల వద్దకు వచ్చి చిరుతలు కొడుతూ ఆలపించే కీర్తనలను వృద్ధులు ఆసక్తిగా విని తమకు తోచిన విధంగా వారకి కానుకలు అందజేస్తారు.

భోగీ పండుగను పురస్కరించుకుని..

భోగి పండుగను పురస్కరించుకుని ఆదివారం టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలు అందరూ సుభిక్షంగా భోగ భాగ్యాలతో, పాడి పంటలతో, సుఖ శాంతులతో ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆమనగల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

భోగి వేడుకల్లో పాల్గొన్న యాట నర్సింహ ముదిరాజ్..

కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన భోగి వేడుకల్లో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మోడీ చెంచులతో సమావేశం

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకంలో భాగంగానే సోమవారం 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన ప్రాంత చెంచులతో వర్చువల్‌గా నిర్వహించే సమావేశానికి జిల్లా యందలి 88 ఆవాస గ్రామాల చెంచు ప్రజలందరూ ఆహ్వానితులేనని, చెంచులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రధాని నిర్వహించే ఈ సమావేశం సోమవారం ఉదయం 12 :00 గంటలకు ప్రారంభం అవుతుందని 88 చెంచు గ్రామాల చెంచు లబ్ధిదారులందరూ ఉదయం 10:00 కే మన్ననూరు వేదిక వద్దకు హాజరు కావాలని తెలిపారు. ప్రధాని వర్చువల్ సమావేశానికి కావలసిన అన్ని ఏర్పాట్లను మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లను అధికారులు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కూడా హాజరు కానున్నట్లు తెలిపారు.

యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలి

- మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్ అన్నారు. శేరిగూడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. కేవలం కాలాక్షేపానికే పరిమితం కావద్దన్నారు. క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాయితి మోహన్ రెడ్డి, ఉప్పరిగూడ సింగిల్ విండో వైస్ చైర్మన్ క్యామ శంకర్, విద్యాకమిటీ చైర్మన్ కంబాలపల్లి సురేందర్, తాటిపల్లి అంజయ్య, నిర్వాహకులు ఇప్ప నరేష్ టిల్లు, పవన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు..బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-శంకరపల్లి

మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని మిర్జాగూడ, ఇంద్ర రెడ్డి నగర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2,లో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి వార్డు సభ్యులు వై. ప్రవీణ్ కుమార్, చిట్టమ్మ, శారద, కమలమ్మ, సురేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, ఒగ్గు అంజయ్య ల తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5 వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలు , మూడో బహుమతి రూ. 2 వేల చొప్పున మహిళలకు నగదు 200 మందికి ఇవ్వడం జరిగింది. డప్పు శీను, భాస్కర్, గణేష్ నాయక్, ద్రోణాచారి, కొండల్, శంకర్, గఫార్, రాజు కిరణ్ గౌడ్, ఆర్ అంజి, తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి తోటి విద్యార్థుల ఆర్థిక సాయం

2010 బ్యాచ్ విద్యార్థులు రూ.50 వేలు అందజేత

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన బైకని శ్రీకాంత్ కొన్ని రోజుల కిందట మృతి చెందారు. మతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మీరాఖాన్‌పేట పాఠశాలలో చదువుకున్న 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆ బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఎల్లవేళలా మేము అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. ఆధైర్య పడవద్దని తోటి విద్యార్థులు ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్ది సురేష్, బరపటి శ్యామ్, నీలం మహేందర్, ఢిల్లీ నరేష్, ఎడ్ల శ్రీకాంత్, మల్యాపురం భరత్, మొగిలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



చినతుండ్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-యాచారం



మండలం పరిధిలోని చిన్నతుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 విద్య సంత్సర 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆది వారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమ్మే ళనంలో ఆనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసు కుంటూ గడిపారు. చిన్ననాటి ఆటలు పాటలు ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు విద్య బోధనలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బండ శ్రీనివాస్, డీ శ్రీకాంత్, ఎం ఎస్ శ్రీకాంత్, జి శివకుమార్, ఏ వెంకటేశ్, అర్ మహేందర్, జి మౌనిక, బీ భాగ్య, కే మమత, మంగ, ఎం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సాలానా ఉర్సే ఉత్సవాలకు దాతల సహకారం

నవతెలంగాణ-కేశంపేట



మండల పరిధిలోని లింగంధన గ్రామంలో ఆదివారం సాలానా ఉర్సే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉర్సే నిర్వహణ కోసం దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు. కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి 4వేలు, కాంగ్రెస్ మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బండె రాజేందర్ రెడ్డి 2వేలు, 50కిలోల రైస్ ఉర్సే నిర్వాహకులు మహ్మద్ మౌలాన, సయ్యద్ హుసేన్‌లకు అందజేశారు. ఉర్సు ఉత్సవాలు విజయవంతం కావాలని దాతలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్,లింగంధన గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య, పురుషోత్తం, గోపాల్, వినయ్, గుమ్మాడయ్య రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.